# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 18 మార్చి 2025 | పేజీలు 8


## మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టు ఉన్నట్లా?



- ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- పథకాల అమలులో పారదర్శంగా వ్యవహరించాలని ఆదేశించామన్న ముఖ్యమంత్రి
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతోందని వెల్లడి


-3 లో

# కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై... చర్యలకు హైకోర్టు ఉత్తర్వులు




బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని కమ్మ సంఘం కళ్యాణ మండపం..

- బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ "సుజాత శ్రీహరి" అభ్యర్ధనపై స్పందించిన హైకోర్టు..
- నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కి హైకోర్టు ఆదేశం..



KAMMA SEVA SAMITHI
FUNCTION HALL
Plot No. 195, 196 & 325, Sri Sainath Society, Bahadurpalli Chourastha, Gandimaisamma, Dundigal Mdl., Medchal Dist. T.S.

Cell : 7337577719, 9000087872, 9247455956, 9347000038

No. 798 Date 21/12/24

Received with from Mr./Mrs. Krishna murthy

R/o. 9848254251

the following for booking KAMMA SEVA SAMITHI Date March 2nd ...

purpose of 45,000

Total Amount 10,000 / 35,000

SEPARATE :

Balance amount Rupees

For KAMMA SEVA SAMITHI

Signature

Party's Signature

The Original receipt is received and I confirm to all the terms and conditions of KAMMA SEVA SAMITHI

అద్దెలు వసూళ్ళు చేస్తున్నట్లు రసీదు..

- సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్"తో వ్యాపారం..
- వివాహాది శుభకార్యాలకు అద్దెల వసూళ్ళపై ఫిబ్రవరి 6న మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి..
- దుండిగల్ గండిమైసమ్మ తహాశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన పిటిషనర్ సుజాత..
- నిర్లక్ష్యం వహించిన.. రెస్పాండెంట్స్ 2 అండ్ 4 (కలెక్టర్, తహాశీల్దార్)..
- ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మాజీ సర్పంచ్ "శివునూరి సుజాత శ్రీహరి"..
- దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కమ్మ సంఘం ఫంక్షన్ పరిశీలించాలని..
- పిటిషనర్ ఆరోపణలు సరైనవని తేలితే 2019 మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు..

ప్రభుత్వ భూమిలో "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మించి" వివాహాది శుభకార్యాలకు అద్దెలు వసూళ్ళు చేస్తూ.. వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలతో.. బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ "శివునూరి సుజాత శ్రీహరి" గత నెల ఫిబ్రవరి 6న మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి, దుండిగల్ గండిమైసమ్మ మండల తహాశీల్దార్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదు దారులు సుజాత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. మాజీ సర్పంచ్ సుజాత అభ్యర్ధనను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు తాజాగా నాలుగు వారాల గడువు లోపల సంబంధిత అక్రమ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్న సంబంధిత నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ దర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 17:



-2లో

## సంబురంగా శివపార్వతుల లగ్గం

- ఎములాడలో ఏటా కామదహనం తదుపరి మహాక్రతువు
- అక్షింతలు, జీలకర్ర బెల్లం పెట్టుకొని పెళ్లాడిన హిజ్రాలు, జోగినిలు
- రాజన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు
- పట్టువస్త్రాలు సమర్పించిన ఆలయ ఈవో, మున్సిపల్‌కమిషనర్

-3 లో



## విద్యార్థి ఆత్మహత్యాయత్నాన్ని ప్రభుత్వం తొక్కిపెట్టింది..

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరోపణ

- ఆ అవసరమే తమకు లేదన్న మంత్రి సీతక్క
- వ్యక్తిగత కారణాలవల్లే ఆత్మహత్యాయత్నం చేశాడని వివరణ
- అసెంబ్లీలో మంత్రి సీతక్క వర్సెస్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



-3 లో


# కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై.. చర్యలకు హైకోర్టు ఉత్తర్వులు..



227 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై చర్యలు శూన్యం..



బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227లో పోరంబోకు స్థలం 353.35 ఎకరాలుగాఎకరాలుగా పేర్కొన్న అధికారులు.. ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను నేటికీ ప్రోత్సహిస్తున్నారు.. నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై నేటికీ తహశీల్దార్ జాలీ చూపించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ముడుపులు పుచ్చుకుని సహకరిస్తున్నారు కాబోలు అంటూ ఆరోపణలు లేకపోలేదు.. దీనికి తోడు అక్రమ షెడ్డు పక్క నుండే కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కి ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం అధికారుల కనుసన్నల్లోనే పూర్తి చేశారు.. ఇప్పుడు మాజీ సర్పంచ్ అభ్యర్ధన మేరకు హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులు అయినా అమలు చేస్తారా.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు హైకోర్టు ఆదేశాలు పాటిస్తారా..? నిర్లక్ష్యం వహిస్తారా..? వేచి చూడాలి.. వేలకోట్లు విలువచేసే 227 ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుకుందాం..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.


9951944277

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

అక్రమ షెడ్డు కూల్చివేతకు దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు...

**- మొదటి పేజీ తరువాయి**

దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు పోరంబోకు స్థలంగా నిర్ధారించి నోటీసులు జారీచేసిన అదే రెవెన్యూ అధికారులు "చిత్ర విచిత్రంగా" వ్యవహరిస్తున్నారు.. ధరణీ రిజిస్ట్రేషన్‌లు, నాలా కన్వర్శన్‌లు..! మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యధేచ్ఛగా రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారని.. ప్రభుత్వ (ఎస్‌డిఎఫ్) నిధులతో రూ.60 లక్షల వ్యయంతో కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కి సీసీరోడ్డు నిర్మిస్తున్నార ని..! పలుమార్లు "పెన్ పవర్" దినపత్రికలో వార్తా కథనాలతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో, దుండిగల్ తహశీల్దార్ దృష్టికి



పెన్ పవర్

7 శుక్రవారం, ఫిబ్రవరి 2025 | పెన్ పవర్ | తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | 3

227 ప్రభుత్వ భూమిలో..
అద్దెలు వసూళ్ళు..

మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత ఫిర్యాదు..

బహుదూర్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ (2004) శివునూరి సుజాత..

తహశీల్దార్ నోటీసులో 353.35 ఎకరాలు పోరంబోకు..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో గద్దం సాహితీ రెడ్డికి ఫైల్ నెం.నెం. B/528/2024 మే 7న జారీచేసిన నోటీసును.. E5/5365/2001 నాటి ప్రొసీడింగ్‌ను పరిశీలించిన తరువాతనే, దుండిగల్ మండలం తహశీల్దార్, గద్దం సాహితీ రెడ్డికి ఒక లేఖ జారీ చేశారని, అందులో 227 ప్రభుత్వ భూమి 353-35 ఎకరాలు పోరంబోకుగా తహశీల్దార్ నిర్ధారించారని సుజాత పేర్కొన్నారు..

పైన పేర్కొన్న కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ అనధికారికంగా, చట్టవిరుద్ధంగా నిర్వహించి భారీ మొత్తంలో వసూల్ చేయబడిన నిర్మాణమని, ఇది భూమి అసెస్‌మెంట్ చట్టంలోని (3) (1) 3 (ii) నిబంధనలకు విరుద్ధంగా ఉందని ,ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని, లేదా ప్రభుత్వం పేర్కొన్న ఫంక్షన్ హాల్, వృద్ధాశ్రమాన్ని స్వాధీన పరచుకోవాలని కోరారు.. ఫంక్షన్ హాల్ అద్దెలను ప్రభుత్వ ఖజానాకు జమ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

- సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించి అద్దెలు వసూళ్ళపై ఫిర్యాదు..
- హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్‌ను అద్దెకు ఇస్తూ డబ్బు సంపాదన..
- 2004 లో సర్పంచ్‌గా ఉన్నప్పుడే 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించారని హైకోర్టులో రిట్‌పిటిషన్..
- అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులో 227లో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న ఎమ్మార్వో..
- భూమి అసెస్మెంట్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా అద్దెలు వసూళ్ళు చేస్తున్నట్లు ఫిర్యాదు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 6: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గండిమైసమ్మ దుండిగల్ మండలం, బహుదూర్‌పల్లి గ్రామ శివారు సర్వే నెం. 227లో ప్రభుత్వ భూమిలో కమ్మ సంఘం భవన్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించి, భారీగా అద్దెలు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ భూమి నుండి డబ్బు సంపాదించడంపై బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.. నా పదవీకాలంలో బహుదూర్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా 2004లో ఉన్నప్పుడు, హైకోర్టులో రిట్‌పిటిషన్ నెం. 22900/2004 ద్వారా దాఖలు చేశానని సుజాత పేర్కొన్నారు.. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించినందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో, హైకోర్టు ఆదేశానుసారం.. సర్వే నెం. 227/1 ప్రభుత్వ భూమిపై అప్పటి జాయింట్ కలెక్టర్, జగన్మోహన్ ఐఏఎస్ అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి 09-09-2009 నాటి ప్రొసీడింగ్ నెం. E5/5365/2001 ద్వారా పరిశీలించి.. 227 మొత్తం పూర్తిగా ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన జాయింట్ కలెక్టర్, ఎటువంటి అనుమతులు ఇవ్వబడవని ప్రొసీడింగ్ ద్వారా స్పష్టతను తెలిపారు..

epaperpenpower.in
07 Feb 2025 - Page 3

తీసుకెళ్ళినా నిర్లక్ష్యం వహించారే కానీ.. చర్యలు తీసుకోలేదు..

## మున్సిపల్ తరపు న్యాయవాది..

పిటిషనర్ మాజీ సర్పంచ్ సుజాత శ్రీహరి సమర్పించిన ఫిర్యాదును దుండిగల్ మున్సిపల్ అధికారులు పరిగణలోకి తీసుకుంటారని.. సంబంధిత సైట్‌ను తనిఖీలు చేపట్టి పరిశీలిస్తారని, ప్రతివాది నెం. 3 దుండిగల్ మున్సిపల్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.. పిటిషనర్ చేసిన ఆరోపణలు రుజువు అయితే..! తెలంగాణ మునిసిపాలిటీ చట్టం, 2019 కింద నిర్దేశించిన విధానానికి అనుగుణంగా.. ప్రతివాది నెం.5 అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్‌పై ఖచ్చితంగా చర్య తీసుకుంటారని మున్సిపల్ తరపున న్యాయవాది తెలిపారు..

## ప్రభుత్వ భూమిలో కమ్మ సంఘం ఫక్షన్ హాల్: మాజీ సర్పంచ్ సుజాత..

గండిమైసమ్మ దుండిగల్ మండలం, బహుదూర్‌పల్లి గ్రామ శివారు సర్వే నెం. 227 లోని ప్రభుత్వ భూమిలో.. దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం ఎలాంటి అనుమతులు లేని, మున్సిపల్ ఇంటిపన్ను కూడా లేని అక్రమ నిర్మాణంతో అద్దెలు వసూళ్ళు చేస్తున్నారని పేర్కొన్నారు.. కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై, నిర్వాహకులు అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్‌పై చర్యలు చేపట్టాలని 06.02.2025న ప్రతివాది నెం.2 మేడ్చల్ జిల్లా కలెక్టర్.. ప్రతివాది నెం.4 దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ..! సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని..జిల్లా కలెక్టర్, దుండిగల్ తహశీల్దార్ నిర్లక్షం వహించారని ఆరోపణలతో పిటిషనర్ హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేసినట్లు హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు..

## కమ్మ సంఘం ఫిర్యాదుల విషయంలోనూ..

తాజాగా బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత శ్రీహరి ప్రభుత్వ భూమిలో నిర్మించిన కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై చర్యలకు ఇచ్చిన, ఫిర్యాదులను కూడా మేడ్చల్ జిల్లా కలెక్టర్, దుండిగల్ తహశీల్దార్ బుట్ట దాఖలు చేశారు.. దీంతో మాజీ సర్పంచ్ సుజాత పూర్తి ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించారు.. పిటిషనర్ అభ్యర్ధన మేరకు సంబంధిత ఆధారాలు పరిసదీలించి చర్యలకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది..

**వివరాల్లోకి వెళ్ళితే..**

2025లో దాఖలు చేసిన పిటిషన్ డబ్ల్యు.పి నెం. 6976 పై హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది.. పిటిషనర్ తరపు న్యాయవాది, ప్రతివాది(రెస్పాండెంట్) నెం. 2 అండ్ 4 తరపున రెవెన్యూ విభాగం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీమతి టేకూరు శ్వేత.. 3వ ప్రతివాది తరపున స్టాండింగ్ కౌన్సిల్ పుట్ట కృష్ణారెడ్డి హాజరయ్యారని ఆర్డర్‌లో పేర్కొన్నారు..

## మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టు ఉన్నట్లా?

**హైదరాబాద్ పెన్ పవర్:**తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొంతమంది అంటున్నారని, మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని తమ ఎమ్మెల్యేలకు, అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నామని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 54 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. మొదటి ఏడాదిలో ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాలతో లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు త్వరలో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తామని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటి వరకు కులగణన జరగలేదని తెలిపారు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్
గాంధీ చెప్పారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతోందని తెలిపారు. తాము అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడిందని అన్నారు.
ఇక, ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.

# సంబురంగా శివపార్వతుల లగ్గం

**వేములవాడ: పెన్ పవర్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణం ఇవాళ అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగింది. అయితే ఎక్కడ లేని విధంగా ఒక వైపు శివపార్వతుల కళ్యాణం జరుగుతుంటే మరోక వైపు శివపార్వతులు, జోగినిలు, హిజ్రలు శివుడిని పెళ్లాడుతూ తన్మయం చెందారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని చోట్ల మహ శివరాత్రి రోజు శివ కళ్యాణం జరిగితే వేములవాడ లో ఏటా కామదహనం తర్వాత శివ పార్వతులు కళ్యాణం జరుగుతున్న అనవాయితీ కొనసాగుతుంది. ఆలయ చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కొళ్లు నిర్వహించారు. రెండు గంటల పాటు వేద మంత్రోచ్చారల తో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. దివ్య కళ్యాణ మహోత్సవం కు దేవస్థానం తరుపున ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్వామి వారికళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. మహా క్రతువులో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి మంజుల పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వతులు తరలివచ్చారు.
రాజన్న సన్నిధిలో శివ పార్వతులు జోగినిల సందడి చేశారు. కళ్యాణ సమయంలో శివున్నే పెళ్లి చేసుకున్నట్లు భావించి, జీలకర్ర బెల్లం పెట్టుకొని అక్షింతలు వేసుకున్నారు. శివ పార్వతులు, జోగినిలు ప్రతి సంవత్సరం శివ కళ్యాణం నాడు సాక్షాత్తు శివున్నే పెళ్లి చేసుకున్నట్లు భావించుకోవడం తమకు వరంగా వస్తుందని, ఈసారి సైతం స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.

## విద్యార్థి ఆత్మహత్యాయత్నాన్ని ప్రభుత్వం తొక్కిపెట్టింది.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ సంక్షేమ వసతి గృహాలలో వసతులు సరిగా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల తన నియోజకవర్గంలోని బీసీ హాస్టల్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. ఆ విద్యార్థి రెండు రోజులుగా కోమాలో ఉన్నాడని వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయాన్ని బయటకు రానీయకుండా తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. అయితే, ఈ ఆరోపణలను మంత్రి సీతక్క ఖండించారు. ఏ విషయాన్నీ తొక్కిపెట్టాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదన్నారు. సదరు విద్యార్థి వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యాయత్నం చేశాడని, మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వివరించారు.
నీలోఫర్ లో చేర్పించి విద్యార్థికి చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రి సీతక్క హితవు పలికారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నట్లు కేసీఆర్ పాలనలో హాస్టళ్ల నిర్వహణ బాగుండేదనే మాటే నిజమైతే.. కేసీఆర్ పదేళ్ల పాలనలో మొత్తం 114 మంది గురుకుల విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో చెప్పాలని మంత్రి సీతక్క నిలదీశారు. దుబ్బాక హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం ఘటనకు సంబంధించి నివేదిక తెప్పించుకుని సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి అసెంబ్లీలో ప్రకటించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు స్వయం ఉపాధి కల్పించాలనేది మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (మార్చి 17) ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువ వికాసం పథకం ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని.. వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనలో యువతకు అండగా ఉంటామని పేర్కొన్నారు మంత్రి సీతక్క. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఏంటీ..?**

రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల ప్రక్రియ సోమవారం (మార్చి 17) నుంచి ప్రారంభం అయ్యింది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. అర్హులను ఎంపిక చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున (జూన్ 2) లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు గరిష్టంగా రూ.3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్లతో సబ్సిడీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. దీన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు ఆయా కార్పొరేషన్ల వెబ్‌సైట్‌లో ఇప్పటికే వెల్లడించారు.

### పార్టీలకతీతంగా ప్రధానిని కలుద్దాం..

# బీసీ కోటా సాధిద్దాం



**హైదరాబాద్ పెన్ పవర్:**జెండా అజెండాలు పక్కన పెట్టి బీసీ బిల్లుకు సహకరించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అసెంబ్లీలో బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి..బీసీ కోటాపై పార్టీలకతీతంగా ప్రధాని మోదీని కలుద్దామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుకు తాను నాయకత్వం వహిస్తానన్నారు రేవంత్. కిషన్ రెడ్డి,బండి సంజయ్, బీజేపీ నేతలు ప్రధాని అపాయింట్ మెంట్ ఇప్పించాలన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కోటా ఆమోదం పొందేలా పోరాడుదామన్నారు. మనమంతా కలిసి కట్టుగా ఉన్నామని సంకేతం ఇవ్వాలన్నారు రేవంత్. చట్టబద్దత కోసం బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టామన్నారు రేవంత్. తాము చేసిన కులగణన నూటికి నూరు శాతం కరెక్ట్ అని చెప్పారు. బీసీ జనాభా 56 శాతమని కులగణనలో తేల్చామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు . రాజకీయంగా కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉన్నారని చెప్పారు.
రాహుల్ గాంధీ చెప్పినట్లు కులగణన చేశామన్నారు రేవంత్. బలహీన వర్గాలకుఅండగా ఉండాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రవేశపెట్టాం. 2024 ఫిబ్రవరి 4న కేబినెట్ లో తీర్మానం చేశాం. 2025 ఫిబ్రవరి 4న కులగణన నివేదిక అసెంబ్లీలో ఆమోదం పొందింది. కాబట్టి ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా జరుపుకుందామన్నారు రేవంత్. కులగణన సర్వేలో ఒకసారి సర్వేలో పాల్గొనని వాళ్లకు రెండోసారి అవకాశం ఇచ్చాం. 3 కోట్ల55లక్షకు మందికి పైగా సర్వేలో సంపూర్ణ వివరాలు ఇచ్చారు. 75 వేల మంది డేటా ఎంట్రీ ఆఫీసర్లు పాల్గొన్నారు. వివాదాలకు తావులేకుండా అందరికీ న్యాయం చేస్తాం. బీసీలకు విద్యా,ఉద్యోగాలు, రాజకీయాల్లో న్యాయమే తమ లక్ష్యమని అన్నారు సీఎం రేవంత్.

# ఓయూ లో ఉద్రిక్త వాతావరణం

**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం ఉదయం ఓయూలో ఉద్రిక్తత నెలకొంది. ఓయూ లో నిరసనలు, ఆందోళనలు నిషేధిస్తూ ఉత్తర్వుల పై సర్క్యులర్ జారీ చేయడంపై విద్యార్థులు మండిపడ్డారు. ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని అన్ని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసాయి. ఓయూ విసీ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఐక్య విద్యార్థి సంఘాలు పాల్గోన్నాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థుల సంఘాలు నిరసనకు దిగాయి. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో లకు తరలించారు.

# ఉద్యమాల నుంచి వచ్చాం.. కేసులకు భయపడం: జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌తో కేటీఆర్ ములాఖత్

**హైదరాబాద్ పెన్ పవర్:** అక్రమ కేసులు బనాయించి ఆడబిడ్డలను జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలీని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉందని విమర్శలు గుప్పించారు. డిజిటల్ మీడియా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్?లతో చంచల్ గూడ జైల్లో సోమవారం (మార్చి 17) కేటీఆర్ ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారని.. దీని గురించి ఓపెన్?గానే మాట్లాడుకుంటున్నారన్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని అన్నారు.

ముఖ్యమంత్రికి తమ బాధలు అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్?కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా..? జర్నలిస్టులను జైలుకు పంపుతారా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి దాడులతో వేధిస్తోందని ఆరోపించారు.



ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారన్నారు. 6 గ్యారంటీలతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి.. ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడని విమర్శించారు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా..? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్?కు కుటుంబం గుర్తుకురాలేదా..? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ తరుపున జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్?ల కోసం న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరని.. మేమంతా ఉద్యమాల నుంచి, జనం వచ్చిన వాళ్లమని.. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదన్నారు.రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుందని.. ఇప్పుడు ఆయనకు వంతపడే వాళ్లకు కూడా ఇదే జరుగుతుందని హెచ్చరించారు. రేవతి, తన్వి యాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చని.. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా..? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడన్నారు. రూ.71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని రేవంత్ రెడ్డి చెప్పాడు.. దీనికి కారణం అతడి అసమర్థ విధానాలేనని విమర్శించారు. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయని చెప్పుకున్న రేవంత్ రెడ్డి రూ.71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిలా తెలంగాణ మారిందన్నారు. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలని రిక్వెస్ట్ చేశారు.

## వామ్మో అక్కడ బిర్యానీ తింటే... ఆస్పత్రిలో బెడ్ బుక్ చేసుకోవాల్సిందే..

### నెక్లస్ రోడ్ రైల్ కోచ్ రెస్టారెంట్ లో బొద్దింకల బిర్యానీ




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదారాబాద్ నెక్లెస్ రోడ్డు లోని రైల్ కోచ్ రెస్టారెంట్ లోని ఫుడ్ లో బొద్దింకలు రాజ్యమేలుతున్నాయి. చూడడానికి రైలులా ఉండే రైల్ కోచ్ రెస్టారెంట్ కష్టమర్ల.. ఆరోగ్యం విషయంలో హెూటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..

చూడటానికి వెరైటీగా ఉందని నెక్లస్?రోడ్?లోని రైల్ కోచ్ రెస్టారెంట్ కు బిర్యానీ తినేందుకు వెళుతున్నారా.. అయితే ముందుగానే ఆస్పత్రిలో బెడ్ బుక్? చేసుకోవాల్సిందేనని ఈ సంఘటన బట్టి అర్దమ వుతుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్ని దాడులు చేసిన రెస్టారెంట్? యాజమాన్యాలు క్లీనింగ్ విషయంలో మాత్రం మారడం లేదు. కుళ్లిపోయిన కూరగాయలు.. కాలం చెల్లిన పదార్థాలు.. బొద్దింకలతో ఆహారం ఇలా ఒకటేమిటి అంతా చెత్తగా ఉంటున్నాయి రెస్టారెంట్లు.. హెూటళ్లు.తాజాగా విజయ్? అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి నెక్లెస్ రోడ్డు లోని రైల్ కోచ్ రెస్టారెంట్ కు లంచ్?చేసేందుకు వెళ్లాడు. ఆ హెూటల్లో బిర్యానీ ఆర్డర్? ఇచ్చారు. వేడి వేడిగా తీసుకొచ్చిన బిర్యానీని సగం తిన్నారు. అప్పుడే అసలువిషయం బయట పడింది. తింటున్న బిర్యానీలో బొద్దింక రావడంతో షాక్? అయిన కష్టమర్? .. రెస్టారెంట్? నిర్వాహకులను నిలదీశాడు. ఫుడ్? సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేస్తానని రెస్టారెంట్ బాధితులు తెలిపారు.

## పడుకున్న ఓనర్‌ను తుపాకీతో కాల్చిన పెంపుడు కుక్క.. అసలేం జరిగిందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో గన్ కల్చర్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి ఇంట్లో గన్ కామన్ అయిపోయింది. ఈ గన్ కల్చర్ భూతానికి వందల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో మరో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ పెంపుడు కుక్క యాజమానిని గన్?తో కాల్చింది. తృటిలో తప్పించుకున్న యాజమాని స్వల్ప గాయాలతో ప్రాణాలు దక్కించుకున్నాడు. కుక్క గన్ కాల్చడం ఏంటి..? అనుకుంటున్నారా.. అయితే పూర్తి వివరాలు తెలుసుకుందాం. టేనస్సీలోని మెంఫిస్‌కు చెందిన ఓ దంపతులు ఓరియో అనే ఏడాది వయసున్న పిట్ బుల్ కుక్కను పెంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి ఆ దంపతులు నిద్రిస్తుండగా బెడ్ పక్కనే తుపాకీ ట్రిగ్గర్?లో కుక్క కాలు ఇరుక్కుపోయింది. గాఢ నిద్రలో ఉన్న దంపతులు ఇది గమనించలేదు. దీంతో ఓరియో తన కాలు బయటకు తీసుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తూ గన్ మిస్ ఫైర్ అయ్యింది. బుల్లెట్ నేరుగా వెళ్లి నిద్రిస్తోన్న యాజమానికి తగిలింది. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించారు. బుల్లెట్ తొడకు తగలడంతో ప్రాణపాయం తప్పింది. ఈ ఘటనపై ఆరా తీసిన పోలీసులు.. ప్రమాదశాత్తూ జరిగిన ఇన్సిండెట్?గా పేర్కొన్నారు. ఈ ఘటనపై కుక్క యాజమాని ఫ్యామిలీ స్పందిస్తూ.. “ఓరియో చాలా సరదాగా ఉండే కుక్క. దానికి ఎగరడం, దూకడం అంటే ఇష్టం. కానీ ఈ ఘటన అనుకోకుండా జరిగిపోయింది” అని అన్నారు. ఈ ఘటన నెట్టింట్లో వైరల్ కావడంతో నెటిజన్లు స్పందిస్తున్నారు. ట్రిగ్గర్ లాక్ చేసి పెట్టాలంటూ కొందరు.. పెంపుడు జంతువులకు తుపాకులు దూరంగా పెట్టాలంటూ ఇంకొందరు కామెంట్స్ చేస్తున్నారు.

అయితే.. ఈ తరహా ఘటనలు జరగడం అమెరికాలో ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. రెండు సంవత్సరాల క్రితం, కాన్సాస్‌లో ఒక జర్మన్ షెపర్డ్ కుక్క వేట తుపాకీపై కాలు పెట్టడంతో అది ఫైర్ అయ్యి ఓ వ్యక్తి మృతి చెందాడు. 2018లో, ఐయోవాకు చెందిన 51 ఏళ్ల వ్యక్తి తన పిట్ బుల్-లాబ్రడార్ మిక్స్ ద్వారా కాలికి బుల్లెట్ తగిలింది.

# మోసగాళ్లకు మోసగాడీ కుర్రాడు.. స్కామర్ నుంచి పదివేలు వసూలు చేసిన వైనం

- అశ్లీల వీడియోలు పంపించావంటూ బెదిరింపు కాల్ చేసిన మోసగాడు
- బంగారు చైన్ కుదువ పెట్టానని కహానీ చెప్పి స్కామర్ నే డబ్బులడిగిన కాన్పూర్ కుర్రాడు
- రూ. లక్ష వస్తుందనే ఆశతో మూడు విడతలుగా పదివేలు ట్రాన్స్ ఫర్ చేసిన స్కామర్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆన్ లైన్ లో మోసగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకున్న వారు కోకొల్లలు.. డ్రగ్ పార్సిల్ వచ్చిందని, డిజిటల్ అరెస్టు చేశామని బెదిరిస్తూ సైబర్ నేరస్థులు అందినకాడికి దోచుకున్న ఘటనలు వింటూనే ఉంటాం. కానీ ఫస్ట్ టైం ఓ కుర్రాడు మాత్రం బెదిరింపు కాల్ చేసిన దుండగుడినే ఎదురు డబ్బులడిగాడు. సైబర్ దుండగుడి నుంచి పదివేలు తన ఖాతాలోకి ట్రాన్స్ ఫర్ చేసుకున్నాడు. చివరకు మోసపోయానని గుర్తించి తన డబ్బులు తనకు ఇవ్వాలని ఆ మోసగాడు ప్రాధేయపడ్డాడు. ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు.. కాన్పుర్‌కు చెందిన భూపేంద్ర సింగ్ కు ఇటీవల ఓ కొత్త నెంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తనను తాను సీబీఐ అధికారినని పరిచయం చేసుకున్న ఆగంతకుడు.. అభ్యంతరకర వీడియోలు పంపించావంటూ భూపేంద్ర సింగ్ ను బెదిరించాడు. సీబీఐ కేసు నమోదు చేసిందని, అరెస్టు తప్పదన్నాడు. తనకు రూ.16 వేలు ఇస్తే కేసు మూసేస్తానని చెప్పాడు. అయితే, ఇది ఫేక్ కాల్ అని గ్రహించిన భూపేంద్ర సింగ్ భయపడిపోయినట్లు నటించాడు. వీడియోల గురించి తన తల్లికి చెప్పొద్దని వేడుకున్నాడు. దీంతో తన పాచిక పారిందని నమ్మిన సైబర్ నేరస్థుడు.. డబ్బులు ఇస్తే ఎవరికీ చెప్పనని, కేసు కొట్టేస్తానని చెప్పాడు. ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవని, కొన్ని రోజుల కిందట గోల్డ్ చైన్ తాకట్టు పెట్టానని దానిని విడిపించి, అమ్మేసి డబ్బు పంపిస్తానని నమ్మబలికాడు. చైన్ విడిపించాలంటే రూ.3 వేలు కావాలని ఆ స్కామర్ నే అడిగాడు. గోల్డ్ చైన్ పేరు వినగానే ఆశపడ్డ స్కామర్.. రూ.3 వేలు భూపేంద్ర సింగ్ ఖాతాకు ట్రాన్స్ ఫర్ చేశాడు. ఆ తర్వాత భూపేంద్ర సింగ్ మరో కథ అల్లాడు. తాను మైనర్ ను కావడంతో గోల్డ్ చైన్ తిరిగివ్వడంలేదని, తన తండ్రిలా నటించి సదరు వ్యాపారిని ఒప్పించమంటూ తన స్నేహితుడి నెంబర్ ఇచ్చాడు. నగల వ్యాపారిగా స్కామర్ ను నమ్మించిన భూపేంద్ర స్నేహితుడు.. తాకట్టుకు సంబంధించిన మొత్తం క్లియర్ చేస్తే ఆ గోల్డ్ చైన్ పై రూ.1.10 లక్షలు రుణంగా ఇస్తానని చెప్పాడు. దీంతో అత్యాశకు పోయిన స్కామర్ మరో రెండు దఫాలుగా రూ.4,480, రూ.3 వేలు ట్రాన్స్ ఫర్ చేశాడు.ఇలా మొత్తం రూ. 10 వేలకు పైగా సైబర్ స్కామర్ నుంచి భూపేంద్ర, అతడి స్నేహితుడు రాబట్టారు. ఆ తర్వాత తెలివి తెచ్చుకున్న సైబర్ స్కామర్.. భూపేంద్రను మోసం చేయాలని ప్రయత్నించి తానే మోసపోయినట్లు గ్రహించాడు. తన డబ్బు తిరిగి ఇచ్చేయమని భూపేంద్రను, అతడి స్నేహితుడిని బతిమాలుకున్నాడు. అయితే, ఈ స్కామ్ వ్యవహారాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన భూపేంద్ర సింగ్.. మోసగాడి నుంచి తాను రాబట్టిన రూ.10 వేలను విరాళంగా ఇస్తానని మీడియాకు వెల్లడించాడు. ఆన్ లైన్ లో స్కామర్ బెదిరింపులకు భయపడకుండా తిరిగి స్కామర్ నే బురిడీ కొట్టించిన భూపేంద్ర తెలివితేటలను పోలీసులతో పాటు నెటిజన్లు కూడా మెచ్చుకుంటున్నారు.

# టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్య కేసు వివరాలు వెల్లడించిన చిత్తూరు ఎస్పీ




**హైదరాబాద్ పెన్ పవర్:**చిత్తూరు జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామకృష్ణ హత్య కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చిత్తూరు ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ముఖ్య నిందితుడు వెంకటరమణ, అలాగే ఐదవ నిందితుడు రెడ్డప్పరెడ్డిని అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రత్యర్థులను భయపెట్టేందుకే రామకృష్ణను హత్య చేసినట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరైన రెడ్డప్పరెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ముఖ్య అనుచరుడని వెల్లడించారు. హత్యకు ముందు నిందితుడు వైసీపీ ముఖ్య నేతలతో ఫోన్‌లో మాట్లాడినట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. నిందితులు భూ ఆక్రమణలు, బెదిరింపులకు పాల్పడినట్లు ఆధారాలు ఉన్నాయని, వారి అక్రమాలపై పోరాటం చేస్తున్నందుకే రామకృష్ణను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## గురుకులాల్లో గీజర్లు ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్: పెన్ పవర్:**రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సోలార్ పవర్ ఆధారిత గీజర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, ప్రభు?త్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల సౌకర్యాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు వేకువజామున లేచి చన్నీళ్లతో స్నానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే అన్నీ హాస్టళ్లలో గీజర్లను అందుబాటులోకి తేవాలని అన్నారు.

## 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**భైంసా:పెన్ పవర్:**భైంసా పట్టణంలో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. స్థానిక పూలే నగర్ కాలనీకి చెందిన కదం కోమల్ అనే 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో కోమల్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాలనీకి చెందిన ఓ యువకుడి వేధింపులే ఆత్మహత్యకు కారణమని తల్లిదండ్రులు ఆరోపణ. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మరోసారి దూకుడు పెంచిన హైడ్రా అధికారులు

**రంగారెడ్డి: పెన్ పవర్:**రాజేంద్రనగర్ నియోజకవర్గ బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో రెండు కాలనీల మధ్య ఉన్న అడ్డుగోడను హైడ్రా అధికారులు తొలగించారు. శ్రీనివాస ఎంప్లాయిస్ కాలనీ,ఫోర్చ్యూన్ మెడోస్ కాలనీకి మధ్య గతంలో ప్రహరీ గోడను నిర్మించారు. పక్కపక్కనే ఉన్న కాలనీలోకి వెళ్లాలంటే 3 కిలోమీటర్ల మేరకు తిరిగి పోవాల్సి వస్తుంది. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి అట్టి ప్రహరీ గోడను జేసీబీ సహాయంతో తొలగించారు. రెండు కాలనీల మధ్య ఇంటర్నల్ కనెక్టివిటీ కోసం ప్రహరీ గోడను తొలగించినందుకు రెండు కాలనీ వాసులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

## గోడలు దూకడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అలవాటు

### మంత్రి కొండా సురేఖ ధ్వజమ్

**హైదరాబాద్ మార్చి 17: పెన్ పవర్:** గోడలు దూకడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అలవాటని, ఆ అలవాట్లే అందరికీ ఉంటాయనుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ట్యాపింగ్, స్టింగ్ ఆపరేషన్లు చేయడం మీకు అలవాటే కదా అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పై స్టింగ్ ఆపరేషన్ చేశారా? అని ప్రశ్నించారు. కెబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందనుకోవడం లేదని చెప్పారు. తిరుపతిలో తెలంగాణ మంత్రుల లెటర్లు అనుమతించాలని?త్వరలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోరతానని తెలిపారు.బిజెపి సభ్యులు వివాదాలు సృష్టించాలని చూస్తున్నారని వెల్లడించారు. తెలంగాణను వ్యతిరేకించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, కేంద్ర సంస్థలకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదని తెలియజేశారు. దేవదాయ శాఖ పరిధిలోని భూములను రక్షిస్తామని, అన్యాక్రాంతం కాకుండా మహిళలకు లీజ్ కు ఇస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలను ఒకే గొడుగు కిందకు తెస్తామని, ప్రతి ఆలయ ఖర్చులు థర్డ్ పార్టీతో ఆడిట్ చేపిస్తామని కొండా సురేఖ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోంది

**హైదరాబాద్ ,మార్చి 17: పెన్ పవర్:** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.వినూత్న పరిష్కారాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల పెంపునకు క్లీన్ ఎనర్జీ పాలసీ–2024ను ఆవిష్కరించారు.ఆ తర్వాత, ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రం స్వతంత్ర పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, తేలియాడే సౌరశక్తి, వ్యర్థాల నుండి శక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి 2030 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి, 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారని భట్టి చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహించడానికి పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని తెలియజేశారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం..

## తెలంగాణకు చెందిన ముగ్గురు దుర్మరణం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఫ్లోరిడాలో చోటు చేసుకుంది. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం టేకులపల్లికి చెందిన ముగ్గురు మృత్యువాతపడ్డారు. వివరాల్లోకి వెళితే.. టేకులపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పవిత్రదేవిలకు ఇద్దరు కుమార్తెలు. వారిలో రెండో కుమార్తె ప్రగతి రెడ్డిని సిద్ధిపేట సమీపంలో ఉన్న బక్రి చప్రియాల్‌కు చెందిన రోహిత్ రెడ్డికి ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు. రోహిత్ తల్లి సునీత కూడా వారితోపాటే అమెరికాలో ఉంటుంది. అయితే ఇద్దరు పిల్లలు, రోహిత్, ప్రగతి, సునీత కారులో వెళ్తుండగా.. ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రగతి(35), అర్విన్(6), సునీత(56) అక్కడికక్కడే మృతి చెందగా.. రోహిత్, చిన్నకుమారుడికి గాయలయ్యాయి. వీరి మృతితో టేకులపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విశాఖలో కోర్టు చిత్ర బృందం సందడి

**హైదరాబాద్ పెన్ పవర్:**హీరో నాని నిర్మాతగా తెరకెక్కించిన చిత్రం కోర్ట్ స్టేట్ వర్సెస్ ఏ నోబడీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తో భారీ కలెక్షన్లతో దూసుకెళ్తుంది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రోషన్, శ్రీదేవి ఇతర పాత్రలలో మెప్పించారు. ఇందులో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్ష వర్ధన్ తదితరులు కీలకంగా నటించారు. మార్చి 14న హోలీ పండగ సందర్భంగా ఈ చిత్రం విడుదలైంది. రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు.మూవీ మంచి టాక్ తో ప్రేక్షకులను మెప్పించింది.ఈ సందర్భంగా మూవీ టీమ్ విశాఖలో సందడి చేశారు.మూవీని ఆదరించిన ప్రేక్షకులకు అభినందనలు తెలిపారు.

# భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు రెండు ఏల్లు

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**మధిర: పెన్ పవర్:** మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి చేసి రెండు సంవత్సరాలు అయినందున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క పిఎ శ్రీనివాస్ మరియు మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు దివంగతులైనందున వారి ఆత్మలు శాంతించాలని కాంగ్రెస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు...

ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ...

మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర..108 రోజులపాటు విజయవంతంగా కొనసాగి ఖమ్మంలో ముగిసింది. 108 రోజుల భట్టి విక్రమార్క గారి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్లో సరికొత్త ఊపు తీసుకువచ్చింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా నిర్విరామంగా 1350 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకుంటూ ముందుకుసాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. పాదయాత్రలో భాగంగా గిరిజనులు, ఆదివాసీలు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, అట్టడుగు వర్గాలు, అణగారిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క గారు ప్రజలతో మమేకం అవుతూ, వారికలో ఒకరిగా నిలుస్తూ,సమస్యల





పరిష్కారానికి స్వాంతన కల్పిస్తూ యాత్ర కొనసాగించారు. భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిన నియోజకవర్గాల్లో పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంతో పాటు.. కేడర్ లో సరికొత్త జోష్ నెలకొంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలందరికీ అప్పుడుగా ఉన్న భట్టి పాదయాత్ర నేతల ఐక్యతకు వేదికగా నిలిచింది. దాని ఫలితమే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అని అన్నారు....ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు అల్లాడి గోపాలరావు, మైలవరపు లక్ష్మీ స్వాతి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, మాగం ప్రసాద్, కోట నాగరాజు, మొండితోక సుధాకర్, రామారావు, సిద్ధంశెట్టి సందీప్, మైలవరపు చక్రి, యన్నం కోటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ, సూర్యదేవర కోటేశ్వరరావు, సాలిక సురేష్, మెండం ఎంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు బాహటం వనజ, వనపర్తి కళావతి, కోమాకుల రమా, కాంగ్రెస్ నాయకులు ఉట్ల రాంబాబు, షేక్ గౌసిద్దీన్, ఎండి రహీం, కరీముల్లా, సంపసాల రామకృష్ణ, గద్దం ప్రశాంత్ బొల్లె పోగు సత్యానందం, జమీల్ పాష, దూదేకుల జానీ, ఆవుల శీను, గుండా వీరారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ శాసనసభ కీలక బిల్లులను 17 మార్చి 2025) ఆమోదించింది. అన్నింటిలో ముఖ్యమైంది బీసీ రిజర్వేషన్ బిల్లు. దీంతో ఇప్పుడు ఈ బిల్లును కేంద్రానికి పంపించనున్నారు. అక్కడ ఆమోదం కోసం పార్టీలన్నీ ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వం కోరింది. దీనికి బీఆర్ఎస్ ఓకే చెప్పింది.ఎప్పటి నుంచే పెద్ద చర్చకు దారి తీసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు సభ ముందుకు ప్రభుత్వం ఇవాళ (17 మార్చి 2025) తీసుకొచ్చింది. తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ పెడితే... ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశ పెట్టారు. బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇదో చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో పక్కా లెక్కలతో సభ ముందుకు బిల్లు తీసుకొచ్చామని వివరించారు. అన్ని పార్టీలు దీన్ని ఉద్దేశాన్ని గ్రహించి బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే బాధ్యత అన్ని పార్టీలు తీసుకోవాలని సూచించారు. దీన్నో రాజకీయ ఎత్తుగడగా ప్రభుత్వం చూడొద్దని సూచించారు. తమిళనాడు స్ఫూర్తితో పార్టీలను ప్రభుత్వం ముందుండి నడిపించాలని అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన బీసీ బిల్లుపై మాజీ మంత్రి హరీష్ రావు కూడా మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు తెలిపారు. చట్టం వచ్చే వరకు అన్ని విధాలుగా మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు నిజంగా హ్యాపీగా ఫీల్ అవుతాయన్నారు. స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు అందినప్పుడు సంతోషపడతాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లో డైరెక్టర్లలో బీసీలకు 50%రిజర్వేషన్ తెచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేసిందన్నారు. మొట్టమొదటిసారి దేశంలో ఎక్కడాలేని విధంగా గౌడన్నల కోసం మద్యం షాపుల్లో రిజర్వేషన్ తెచ్చింది గుర్తు చేశారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేయడంతోపాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని హరీష్ ప్రకటించారు. ఈ బిల్లు పాస్ కావాలంటే ప్రతిపక్షంలో 100 మంది ఎంపీలు ఉన్నారని.. దీనిపై రాహుల్ గాంధీ గట్టిగా పూనుకంటే బిల్లు మద్దతు పొందుతుందన్నారు. మంగళవారం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో మూడు అంశాలను చేర్చాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున హరీష్‌రావు సూచించారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే నిజమైన ప్రేముంటే భేషజాలకు పోకుండా ప్రభుత్వం వాటిని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మొదటి డిమాండ్ చేశారు. బిల్లులో ఈ అంశం చేర్చడానికి ఢిల్లీ పర్మిషన్ అవసరం లేదన్నారు. ప్రభుత్వం అనుకుంటే మంగళవారం నుంచే రాష్ట్రంలో బీసీలకు 42% కాంట్రాక్టు పనుల్లో అవకాశం లభిస్తుందన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలని హితవుపలికారు హరీష్. క్యారీ ఫార్వర్డ్ విధానంలో కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేశారని గుర్తు చేశారు. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆమోదం విషయం పార్లమెంట్ చేతిలో ఉంది కాబట్టి భేషజాలకు పోకుండా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో బీసీ సబ్ ప్లాన్ చేర్చాలని సూచించారు.

# రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా

**హైదరాబాద్ పెన్ పవర్:**
జర్నలిస్టులు రేవతి ,తన్వి యాదవ్ లను చంచల్ గూడా జైల్లో బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.
కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కెసిఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్ గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే ..ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్ కు కుటుంబం గుర్తుకురాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా ? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి తనివి యాదవ్ లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదని అన్నారు.
రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది.



ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వియాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్పూర్ లో రేవంత్ రెడ్డి చెప్పిండు రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైసింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలని అన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం

## శ్రీ లలితామాత ఆలయంలో ముగిసిన వేడుకలు



**జగిత్యాల పెన్ పవర్:** ):జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణన్ని బ్రహ్మర్శి తీగుళ్ల విష శర్మ ఘనంగా నిర్వహించారు. ఆలయ ధ్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మనోత్తములు జరిపించగా మహిళలు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శివనామా స్మరణ చేస్తూ తిలకించారు. రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విష శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరిట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ముగిసాయి. అమ్మవారిని భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.
పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సోమవారం దేవాలయంలో ఉదయం గణపతి పూజ,పుణ్యాహవచనం, రక్షాబంధనంవంటి కార్యక్రమాలు నిర్వహించిన పండితులు శివ పార్వతుల కల్యాణన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ,దేవాలయ కమిటీ సభ్యులు, ట్రస్టీ సభ్యులు వుటూరి శ్రీనాథ్,పాంపట్టి రవీందర్, జిల్లా ప్రభాకర్, మార రాజేశం, వుటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, వనజ, మహేందర్, భక్తులు,మాతలు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో ప్రోటోకాల్ రగడ ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎల్బీనగర్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీజేపీ కార్పొరేటర్ మధ్య ప్రోటోకాల్ వార్ చెలరేగింది. ఈ నెల 12న మన్సూరాబాద్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసారు.
ఆ రోజు ప్రోటోకాల్ ఉల్లంఘించి తమకు సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపన చేశారని సోమవారం జు అదే అభివృద్ధి పనులకు బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శంకుస్థాపన చేసారు. శంకుస్థాపన పూర్తిఅయిన పనులకు మళ్లీ ఎలా శంకుస్థాపన చేస్తావు అని ప్రశ్నిస్తూ అడ్డుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు,కార్యకర్తలు నిరసనకు దిగారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణంతో హయత్ నగర్ పోలీసులు అడ్డుకొని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసారు. వారిని .అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్ కు తరలించారుస . అరెస్ట్ చేసే క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు గాయాలు అయ్యాయి. పోలీసుల దౌర్జన్యం నశించాల్అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేసారు. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్ కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేరుకున్నారు..

## ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ప్రారంభించిన మురళీ మోహన్

**హైదరాబాద్ పెన్ పవర్:** మన దేశంలోనే మొట్టమొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను కేపీహెచ్ బీలో రెండో ఔట్ లెట్ ను ప్రారంభోత్సవానికి సినీ నటుడు మురళీ మోహన్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఐస్బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ తో పాటు పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమొనీకి పాల్గొన్నారు. ఏ2 దేశీ ఆవు పాలు, ఆర్గానిక్ యెల్లో బటర్ తో పాటు సహజసిద్ధమైన తీపి పదార్థాలైన ధాగా మిశ్రీ, కొకనట్ షుగర్, బెల్లం వంటి వాటితో రుచికరమైన మనసుదోచే ట్రీట్ ను అందిస్తోంది. గోంధ్ గమ్ ఒ గ్వార్ గమ్ తో పేటెంట్ పొందిన ప్రిజర్వేటివ్-రహిత ఫార్ములాతో ఐస్ బర్గ్ ప్రతి స్కూప్ లో అత్యంత నాణ్యమైన, ఆరోగ్యకరమైన టేస్ట్ ను ఆస్వాదించొచ్చు. ఇక, కేపీహెచ్ బీలోని కొత్త ఔట్ లెట్ లో ఐస్బర్గ్.. ఒక రూపాయికే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను అందిస్తోంది. హైదరాబాద్ లో ఇలాంటి కాన్సెప్ట్ ఇదే తొలిసారి కావడం విశేషం..! ప్రీమియం నట్స్, డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్, ఆర్గానిక్ సిరప్ లతో పాటు 40కి పైగా ఆర్గానిక్ టాపింగ్స్ తో కస్టమర్లకు మధురానుభూతిని కలిగిస్తోంది ఈ ఔట్ లెట్..! డెత్ బై చాక్లెట్ సండేస్, ఆర్టిసానల్ ఐస్ క్రీం కేక్స్ వంటి సిగ్నేచర్ ఆఫర్ లు ఇప్పటికే హైదరాబాదీలను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

## ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి::

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల, పెన్ పవర్:** ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు,తహసిల్దార్లు,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగాఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ధరణి దరఖాస్తులు ఇప్పటి నుండి ప్రతి ధరణి దరఖాస్తులు సంబంధించిన ఏ దరఖాస్తు అయిన 10 రోజుల లోపు వెను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి,ఎస్ లత, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి , తహసీల్దార్లు, పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలి

పదవి విరమణ పొందుతున్న హోం గార్డు రాములు కి ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల, పెన్ పవర్:**పదవి విరమణ పొందిన అనంతరం మీరు కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు.
జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్.ఐ కిరణ్ కుమార్,ఆర్ ఎస్సై సుమన్ పాల్గొన్నారు..

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు:



**జగిత్యాల, పెన్ పవర్:**జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతతో పరిష్కరించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**:ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ లు మధు సుధన్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ షాదాబ్ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్,హరీష్ రావు లు యావత్ దళిత జాతికి క్షమాపణ చెప్పాలి



**కోరుట్ల, పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి ఆయనే అక్కసుతో అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో , అమర్యాదగా మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బలిజ రాజిరెడ్డి,మోర్తాడు లక్ష్మీనారాయణ బద్ది మురళి ఖండించారు.ఈ మేరకు సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలిజ రాజి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ని ఏకవచనంతో సంబోధిస్తూ అహంకార దుర్వినియోగానికి పాల్పడిబీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మళ్లీ సమర్థించుకుంటున్నారని, వారిని సస్పెండ్ చేయడం శుభ పరిణామమే అన్నారు.ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఏకవచనంతో సంబోధించి అవమాన పరిచిన జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్,హరీష్ రావు యావత్ దళిత జాతికి అసెంబ్లీకి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి వారిని ఎక్కడ కూడా తిరగకుండా చేస్తామన్నారు. వారికి వత్తాసు పలుకుతున్న కేటీఆర్, హరీష్ రావు లకు ఎక్కడ సభలు నిర్వహించిన అడ్డుకుంటూ వారిని నిలదీస్తామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి రంగంలో అలాగే సంక్షేమ రంగంలో అనేక ప్రజలకు చేరువవుతున్నదాన్ని చూస్తూ జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు విషయంలో గాని రైతులకు రుణమాఫీ విషయంలో గాని దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర్తాడు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బద్ది మురళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి దండలతో ఎమ్మెల్సీల నిరసన

**హైదరాబాద్,, మార్చి 17 పెన్ పవర్:**
స్వతివరకూ పసుపు రైతుల సమస్యలు, పసుపు పంటకు మద్దతు ధర లేకపోవడంపై బీఆర్ఎస్ నేతలు పోరాటం చేశారు. పసుపు బోర్డు ప్రకటనతో నిజామాబాద్ రైతుల కష్టాలు తీరలేదని ఎమ్మెల్సీ కవిత పలుమార్లు వ్యాఖ్యానించారు. తాజాగా మిర్చి రైతుల సమస్యలపై అసెంబ్లీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. శాసనమండలి ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన తెలిపారు. మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మిర్చి దండలు వేసుకొని నిరసన తెలిపారు. 25వేల గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ కవిత, మధుసూదనాచారి, మహమూద్ అలీ తదితరులు నిరసనలో పాల్గొని మిర్చి పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతుల్ని ఆదుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్రంలో గత సీజన్లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు అయింది. కానీ ధర లేకపోవడంతో ఈ సీజన్లో సగానికి విస్తీర్ణం తగ్గిపోయింది. కేవలం 2 లక్షల 40 వేల ఎకరాల విస్తీర్ణానికి మిర్చి పంట తగ్గిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి మద్దతు ధర క్వింటాల్ కు 25 వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని'
డిమాండ్ చేశారు.తెలం గాణ మిర్చి పంటలు విదేశీ ఎగుమతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీల డిమాండ్ చేశారు. తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రైతులు లేనిదే రాజ్యం లేదని నినాదాలు చేశారు. మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి రైతులకు మద్దతు లేకపోవడంతో బీఆర్ఎస్ హయాంతో పోల్చితే.. కాంగ్రెస్ పాలనలో పలు పంటలు పండించే విస్తీర్ణం తగ్గిపోతోందని ఆరోపించారు.